**ఒక బాత్రూము/ టాయిలెట్ చాల మంది వాడుకుంటున్నప్పుడు**
**కోవిడ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

1. కోవిడ్ సోకిన వ్యక్తులు/లక్షణాలు వున్న వాళ్ళు ఇతరులు వాడే బాత్రూం, టాయిలెట్, వాష్ బేసిన్ వాడుకున్నప్పుడు కోవిడ్ ఇతరులకి సోకే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది.
2. బాత్రూంలో/టోయిలెట్లో పళ్ళు తోముకున్నప్పుడు, నోరు కడుక్కున్నప్పుడు, వుమ్మటం, దగ్గినప్పుడు గొంతు లోపలినుండి కాండ్రించి వుమ్మటం చేస్తాం కాబట్టి వ్యాధి ఒకరి నుండి మరొకరికి సోకుతుంది. అలాగే నల్లాలు, బక్కెట్లు, మగ్గులు వంటివి ముట్టుకోవటం వల్ల కూడా సోకుతుంది.
3. బాత్రూం/ టాయిలెట్లు సాధారణంగా మూసి ఉంటాయి. పెద్దగా గాలి, వెలుతురూ సోకదు. వైరస్ బయటికి వెళ్లకుండా ఇక్కడ గాలిలో ఎక్కువసేపు ఉంటుంది. అందువల్ల, కోవిడ్ ఇంట్లో గాని, కలిసి వున్న కాంపౌండ్ లో గాని ఒక్కరికి సోకినా, వీటి గురించి ప్రతి ఒక్కరూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.
4. సాధ్యమయినంత వరకూ బాత్రూం, టాయిలెట్లు గాలి, వెలుతురూ వచ్చేటట్లు తెరిచి ఉంచాలి. కిటికీ ఉంటే తెరిచి ఉంచాలి. అవకాశముంటే ఫ్యాన్ పెట్టాలి; అది ఎప్పుడు తిరుగుతూ ఉండేట్టు చూడాలి.
5. రోగి వాడిన తరువాత, 20-30 నిముషాలు ఆగి ఇతరులు వాడాలి. ఈ లోపల వాడ వలసి వస్తే, మాస్క్ పెట్టుకుని వాడాలి.
6. రోగులు, లక్షణాలు వున్న వాళ్ళు ఇంట్లో కూడా టాయిలెట్ వాడేటప్పుడు మాస్కు పెట్టుకునే ఉండాలి. ఒక వేళ బాత్రూం లో దగ్గినా, తుమ్మినా మాస్కు ఉంటే వైరస్ ఇతరులకి వ్యాపించకుండా కొంతయినా ఆపుతుంది.
7. అందరు ముట్టుకునే టాయిలెట్ ఫ్లష్, వాష్ బేసిన్, మగ్గులు, నల్లాలు, బక్కెట్లు వాడే ముందు, వాడిన తర్వాత సబ్బు నీళ్లతో కడుక్కోవాలి.
8. కుదరకపోతే, ఒక లీటర్ నీళ్లలో ఒక టీ స్పూను బ్లీచింగ్ పౌడి వేసి ఆ నీళ్లు బాత్రూమ్/టాయిలెట్ శుభ్రంచేసుకోవటానికి వాడుకోవాలి.
9. గర్భవతులు, అంగ వైకల్యం వున్న వాళ్ళు, చిన్న పిల్లలు, నడవలేని వాళ్ళు ఇటువంటి బాత్రూమ్/టాయిలెట్ వాడటానికి, కోవిడ్ సంబంధిత జాగ్రత్తలు పాటించటానికి, ఇంట్లో వాళ్ళు సహాయం చెయ్యండి.
10. రోగులు వాడిన మాస్కులు పారేసే ముందు, దాని పైన కొంత బ్లీచింగ్ పౌడి కలిపిన నీళ్లు చల్లి చెత్త బుట్టలో పారెయ్యాలి.